20 వరకూ సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి-అమలాపురంసిటీ

అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఈ నెల 6 తేదీ నుంచి 20వ తేదీ వరకూ అమలులో ఉంటుందని డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి 1) అమలాపురం టౌన్, 2) అమలాపురం తాలూకా, 3) అల్లవరం, 4) ఉప్పలగుప్తం, 5) ముమ్మిడివరం, 6) ఐ. పోలవరం, 7) కాట్రేనికోన పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఇది వర్తిస్తుందని ఆయన తెలిపారు. సెక్షన్ 30 ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి నిర్వహించడానికి వీలు లేదని ఆయన అన్నారు. అటువంటివి నిర్వహించడానికి అమలాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందని డిఎస్‌పి తెలిపారు.

ప్రభుత్వాసుపత్రికి సమస్యల సుస్తీ

- కొత్తపేట ఏరియా ఆస్పత్రిలో వైద్యుల కొరత
- ఇబ్బందులు పడుతున్న రోగులు, గర్భిణులు
- అందుబాటులోకి రాని డయాలసిస్ సెంటర్
- ప్రబలుతున్న విష జ్వరాలు

కొత్తపేట ఏరియా ఆసుపత్రి

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిలో సమస్యలు తిష్ట వేశాయి. దీంతో రోగులకు వైద్య సేవలందడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ పేరిట ఏరియా ఆసుపత్రి నెలకొల్పారు నిజంగా ఆసుపత్రిలో పూర్తిగా వైద్యులు ఉండి వ్యాధి నిర్ధారణ పరీక్షా విధానాలు ఉండి మందులు ఉండి వైద్యం ప్రజలకు అందిస్తే నియోజకవర్గం ప్రజలు ఏ ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వ్యాధులు నయం చేసుకోవచ్చు కానీ అలంకారములా ఉన్న ఈ ప్రభుత్వాసుపత్రి ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడటం లేదు.

ఇందులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఏ వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఉన్నా వ్యాధుల తో వ్యాధిగ్రస్తులు హైరానా చెందవలసిందే. ఏరియా ఆసుపత్రిలో ప్రావీణ్యత చెందిన గైనకాలజిస్ట్ ఉంటే గర్భిణులు ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళవలసిన పనిలేదు. గైనకాలజిస్ట్ లేరని లేదా అమలాపురం నుంచి రాజమహేంద్రవరం నుంచి గైనకాలజిస్ట్ డిప్యూటీషన్లోవస్తారని వైద్యాధికారులు చెబుతున్నారు. అయితే ఆ డిప్యూటేషన్ మీద వచ్చే డాక్టర్లు వచ్చేవరకు ప్రసవాలు సజావుగా జరుగుతాయా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారా అని అనుమానంతో గర్భిణులు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం 2006లో జననీ సురక్ష యోజనబీ పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వాసుపత్రుల్లో గర్భిణులు సుఖప్రసవం జరుపుకునేందుకు ఏర్పాటు చేసిన పథకం. ఈ పథకం ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణులు చేరిస్తే వైద్యులు సుఖ ప్రసవం చేసి తల్లి బిడ్డను క్షేమంగా పంపిస్తారు అంటే మాత శిశువుల సంరక్షణ కొరకు ఈ పథకం ప్రవేశ పెట్టారు. కానీ ఈ పథకం ఆచరణలో సాధ్యం కావడం లేదు. 20 మందికి పైగా వైద్యులు ఉండవలసిన ఏరియా ఆసుపత్రిలో కేవలం 8 మంది లేదా 9 మంది ఉండి నెట్టుకు రావడం, పరీక్షా విధానాలు పూర్తిగా లేకపోవడం సరిపడా మందులు లేకపోవడం జరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిల్లో తొందరగా ఎడ్మిట్ చేసుకోరని వేగంగా పేషెంట్లకు సేవలు అందించరనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. రూ.కోట్లు ప్రభుత్వం వైద్యం మీద ఖర్చు చేస్తూ ఉంది అయితే అది ప్రజలకు అందడం లేదనే చెప్పాలి. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా కొత్తపేటలో డయాలసిస్ సెంటర్‌ను నెలకొల్పారు.. ప్రారంభోత్సవం కూడా చేశారు కానీ ఆ డయాలసిస్ సెంటర్ పనిచేయడం లేదు. ఏ రోగికి ఉపయోగపడటం లేదు.

ఎముకుల వైద్యనిపుణులు అవసరం

వైద్య నిపుణులు కొరతే కాకుండా ఏరియా ఆసుపత్రిలో ఎముకల వైద్యులు ఎవరూ లేరు. ఎముకల డాక్టర్లు లేకపోవడంతో మరల ఉన్నత వైద్యం కొరకు రాజమహేంద్రవరం, కాకినాడ ప్రయివేటు ఆసు పత్రుల్లో జాయిన్ అవ్వాల్సిన పరిస్థితి. ఉన్నతాధికారులు స్పం దించి ఎముకల వైద్యుల సేవలు అందుబాటులోకి తీసుకురావాలి.

-వివివి.సుబ్బారావు, డాక్టరేట్, లెక్చరర్, కొత్తపేట

ప్రయివేటు ఆసుపత్రులకు వెళుతున్న రోగులు

కొద్ది రోజుల కింద ట కురిసిన భారీ వర్షాలకు ప్రజలు విష జ్వరాలలతో బాధపడుతున్నారు. రోగులను ఆర్‌ఎంపిలు, ప్రయివేటు ఆస్పత్రులు ఆశ్రయిస్తున్నారు. దీంతో వారు బ్లడ్ కౌంట్ డౌన్ అయిందని ఈ పరీక్షలని ఆ పరీక్షలని చేసి మందుల మీద మందులు ఇచ్చి డబ్బులు మీద డబ్బులు వసూలుచేసి క్యాష్ చేసుకుంటున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉండి అందులో డాక్టర్ లేక సరైన మందు లేక సరైన పరీక్షా విధానాలు లేక వ్యాధిగ్రస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

ఉన్న వైద్యులతో సేవలందిస్తున్నాం

ఆసుపత్రిలో 20 మంది డాక్టర్స్ మరో 20 మంది హెడ్ నర్సులు ఉండాలి. డాక్టర్ల కొరత ఉన్నప్పటికీ ఉన్న వైద్యులతోనే వైద్య సేవలు అందిస్తున్నాం. ముఖ్యంగా జనరల్ మెడిసిన్ వైద్యులు, సర్జికల్ వైద్యులు, చిన్నపిల్లల డాక్టరు లేని లోటు ఉంది. పూర్తి స్థాయిలో మెడిసిన్, వైద్య పరీక్షలు అందిస్తున్నాము.

-డాక్టర్ జి.దుర్గాప్రసాద్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

క్రీడాపోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ

ప్రజాశక్తి-యంత్రాంగం

గుంటూరులోయుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈపోటీలు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ చూపారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

బహుమతులు అందుకున్న ప్రతిభ చూపిన ఉపాధ్యాయులు

అమలాపురంసిటీ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులకు గత నెల్లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ నెల 4,5, 6 తేదీల్లో గుంటూరులో ఎన్‌టిఆర్ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఆటల పోటీలలో పాల్గొని విజేతలు నిలిచిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను యుటిఎఫ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అభినందనలు తెలియజేసింది. స్పీడ్ వాక్ నందు మూడవ బహుమతి అందుకున్న బి.ఇందిర,100 మీటర్స్ రన్నింగ్, షాట్ పుట్ మొదటి, రెండవ బహుమతులు అందుకున్న ఎం.సురేష్ బాబు, జావిలన్‌త్రో నందు రెండో బహుమతి అందుకున్న మంగతాయారు, టెన్నికాయిట్, త్రోబాల్ నందు రెండో

మెడల్‌తో ఉపాధ్యాయుడు సురేష్ బాబు

బహుమతి అందుకున్న ఉపాధ్యాయినిల బృందానికి జిల్లాశాఖ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంటివి ఎ ఎస్.సుబ్బారావు అభినందనలు తెలియజేశారు. **ఉప్పలగుప్తం**: గుంటూరులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్ప జెడ్ పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.సురేష్ బాబు తన ప్రతిభ చూపారు. టీచర్స్ ఒలింపిక్స్ క్రీడల్లో100 మీటర్ల రన్నింగ్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తరపున మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ ,షాట్ పుట్‌లో రెండవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఆదివారం సురేష్ బాబును యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అత్తిలి సురేష్ కుమార్ కార్యదర్శి ఎవి.సూర్యం, యుటిఎఫ్ నాయకులు గుత్తుల సుబ్ర హ్మణ్యం, కామన మధుసూదనరావులతోపాటు యుటి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, పాఠశాల జిహెచ్‌ఎం ఎంవివి. సత్యనారాయణ ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు మండపేటలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-అమలాపురంసిటీ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 7న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మండపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారులు, మండపేట ఎంపిడిఒ కార్యాల యంలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఆయన కూడా మండపేట ఎంపిడిఒ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండల పరిధి లోని అర్జీదారులు ఈ విష యాన్ని గమనించి తమ సమస్యలను డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు పరి ష్కార మార్గాలు పొందా లని విజ్ఞప్తి చేశారు.

యథావిధిగా కలెక్టరేట్‌లో..

జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 7న సోమవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జిల్లా జెసి జెసి టి.నిషాంతి నిర్వహిస్తారని కలెక్టరేట్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని కలెక్టరేట్ అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని ద్రాక్షరామంలో ఆదివారం.మన గ్రామం మన సుభాష్ అనే కార్యక్రమం మంత్రి నిర్వహించారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక నాయకులు పని చేయడం, గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం, పరిష్కారం చూపడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనిద్వారా స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని ఆయన తెలియజేసారు. అదేవిధంగా వేగాయమ్మ పేటలోను, తోటపేట లోను మన గ్రామం-మన సుభాష్ కార్యక్రమం గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుండి గ్రామ సమస్యలు వినతులను ఈ సందర్భంగా ఆయన స్వీకరించారు. ఆయన వెంట ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వేగాయమ్మపేట సర్పంచ్ అంబటి తుకారం జనసేన నాయకులు పాల్గొన్నారు.

నూతన మద్యం దుకాణాల కోసం 300 దరఖాస్తులు

ప్రజాశక్తి-అమలాపురం సిటీ

నూతన మద్యం దుకాణాల కోసం సుమారు 300 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సాధనాల కనక దుర్గా వరప్రసాద్ తెలిపారు. నూతన మద్యం పాలసీ విధి విధానాల్లో భాగంగా జిల్లాలో 150 షాపులు గాను కుదించి ప్రభుత్వం 133 మద్యం దుకాణాలను ఏర్పాటు చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై కనక దుర్గా వరప్రసాద్ ఆదివారం మాట్లాడుతూ జిల్లాలో ఆరు ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయని, రాజోలు, రామచంద్రాపురం, అమలాపురం, కొత్తపేట, ఆలమూరు, ముమ్మిడివరం, స్టేషన్లకు సంబంధించి గతంలో ప్రభుత్వం 150 మద్యం షాపులు నిర్వహించగా వాటిని కుదించి 133 షాపులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.ఈ ప్రక్రియ ఈనెల 1 తేదీ నుండి అప్లికేషన్స్ ఎక్సైజ్ స్టేషన్స్ లో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 6 ఎక్సైజ్ స్టేషన్ల పరిధి నుండి సుమారు 300 అప్లికేషన్స్ అందినట్లు తెలిపారు.ఈ అప్లికేషన్స్ స్వీకరణ అక్టోబర్ 9న సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 11వ తేదీ ఉదయం 8 గంటల నుంచి అధికారులు లబ్ధిదారులు సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహణ లో డ్రా జరుగుతుందని తెలి పారు.దరఖాస్తుల స్వీకరణ మూడు పద్ధతుల్లో ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్‌గా స్వీకరిస్తున్నా మని,ప్రక్రియ ముగిసిన తరువాత కలెక్టర్ సమక్షంలో గోదావరి భవన్ వద్ద అధికారులు, అప్లై చేసిన లబ్ధిదారులు సమక్షంలో డ్రా తీస్తారన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

వాడపాలెంలో శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి-యంత్రాంగం

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లాలో ఆదివారం పలు చోట్ల పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. **కొత్తపేట:** అభివృద్ధికే పెద్దపీట వేస్తామని నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తానని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో జరిగిన పలు సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్లుగా అధికారంలో లేకపోవడం వల్ల నియోజకవర్గంలో అభివద్ధి కుంటుపడిందన్నారు. తాను ఎంఎల్‌ఏగా గెలుపొందటం, ప్రభుత్వం అధికారంలోకి ఉండటం కలిసొచ్చే అంశమని ఇక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబు మాజీ సర్పంచ్ బండారు బుల్లి తాత, టిడిపి మండల అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, యల్లమెల్లి జగన్మోహన్, పప్పుల కొత్తయ్య, కుడుపూడి వెంకటేశ్వరరావు, బడుగు సాధుబాబు, పప్పుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురంరూరల్ :** గ్రామాల్లో అభివృద్ధి పనులకు ,ప్రభుత్వం కట్టుబడి ఉందని అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. బండారులంకలో రూ.2 కోట్లు ప్రభుత్వ నిధులతో నిర్మించే 17 సిసి రోడ్లు, డ్రెయిన్ పనులకు రాష్ట్ర టిడిపి కార్యని ర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, సర్పంచ్ పెనుమాల సునీత, ఏడుకొండలు తో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు బొర్రా ఈశ్వరరావు, లింగోలు పండు, చింతా శంకర్ మూర్తి, మాడ మాధవి, పిచ్చుక శ్యామ్, పెనుమాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బండారులంకంలో శిలాఫలకం ఆవిష్కరణలో ఎంఎల్ఎ ఆనందరావు

ఎస్‌వి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎస్ఐ లక్ష్మణ్

అంకితభావంతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రతీ విద్యార్థి అంకితభావంతో విద్యనభ్యసించి మంచి ఉద్యోగం సాధించాలని ద్రాక్షారమ ఎస్ఐ లక్ష్మణ్ అన్నారు. ద్రాక్షారామంలోని ఎస్‌వి డిగ్రీ ఫ్రెషర్స్ వేడుకలు ప్రిన్సిపల్ ఎస్. రాకో రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. కాలేజీ కరస్పాండెంట్ గంగు మళ్ళ నాగ సోమేశ్వర రావు పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ ఉ అంకిత భావంతో చదివి కుటుంబానికి కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అన్ని తరగతుల విద్యార్థులు తరగతి బేధం లేకుండా అందరూ కలిసి నిలిచి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'నామన'ను తొలగించాలని ప్రదర్శన

ప్రజాశక్తి-అంబాజీపేట

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పై అనుచిత వ్యాఖ్యలు చేసి మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన నియోజకవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబును కన్వీనర్ పదవి నుంచి తొలగించాలని మండల టిడిపి అత్యవసర సమావేశం డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో చేసిన తీర్మానాన్ని సిఎం చంద్రబాబు నాయుడుకు పంపించారు. నందంపూడిలో ఆదివారం మండల టిడిపి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఒండలంలో పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన మండల ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి ని 'నామన' కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పలువురు నాయకులు ఆయన తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల అయినవిల్లి మండలంలో కన్వీనర్ నామన వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా ఆయనను తొలగించాలని టిడిపి నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేయడం జరిగిన విషయం విదితమే. నియోజకవర్గంలో జనసేనకు ఎంఎల్ఎ ఉన్నారని టిడిపి తరపున సరైన నాయకుడు లేకపోవడం కన్వీనర్‌గా ఉన్న నామన పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను విమర్శిస్తూ

నందంపూడిలో టిడిపి నాయకులు, కార్యకర్తల నిరసన

భజనపరులకు వత్తాసు పలుకుతున్న కన్వీనర్ ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని పలువురు ప్రసంగంలో వాపోయారు. టిడిపి తరపున సరైన నాయకుడు లేకపోవడంతో తమ బాధలు, సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అయోమయ పరిస్థితిలు నెలకొన్నాయని వారి తీరుపట్ల అంబాజీపేట మండల టిడిపి శ్రేణులలో అసంతృప్తితో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అనంతరం జైటిడిపి సేవ్ కార్యకర్త అంటూ ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ అత్యవసర సమావేశంలో జిలా బిసి సెల్ అదికార ప్రతినిది, పితాని కేశవ, పుల్లేటికుర్రు ఎంపిటిసి సభ్యుడు పబ్బినీడి రాంబాబు, పళ్ల శ్రీను, అరిగెల నాని, జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మట్టపర్తి భారతి, మాజీ ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షులు నేదునూరి వెంకట రమణబాబు, యాగన రాము తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై న్యాయపోరాటానికి పిలుపు

ప్రజాశక్తి-రాజోలు

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయపోరాటం చేయాలని రాజోలు మండల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టులో వేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడం సమంజసం కాదని వారు అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజోలు అంబేద్కర్ సామాజిక భవనం లో ఆదివారం మాలల న్యాయపోరాట సమితి జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన మండల జెఎసి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజోలు, మలికిపురం మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల జెఎసిల గౌరవాధ్యక్షులు విప్పర్తి సాయిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వేసిన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం దళిత సమాజాన్ని తీవ్రమైన గందరగోళ్ళానికి లోనుచేసిందన్నారు. మండల జెఎసి

సమావేశంలో పాల్గొన్న ఎస్‌సి నాయకులు

కన్వీనర్ మట్టా సురేష్ కుమార్ ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయపోరాటం చేయడానికి మాలల ందరూ ముందుకు రావాల్సిన సమయం అసన్నమైయిందని పిలుపు నిచ్చారు. రాజోలు మండలంలోనున్న మాలల ందరూ రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకునేందుకు ప్రజా ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తా మని జేఏసీ మండల కార్యదర్శి లిఖితపూడి బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మందపాటి మధు, కోర్ కమిటీ సభ్యులు బత్తుల మురళీకృష్ణ, బత్తుల జనార్ధనరావు, కొల్లాబత్తుల సతీష్, కలిగితి శ్రీమూర్తులు, విప్పర్తి నఫా కుమార్, కోరుకొండ జగన్, భయ్యా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

అప్పనపల్లి హైస్కూలు 1998- 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లి హై స్కూల్‌కి చెందిన 1998 -2003 పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం ఆదివారం హై స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఉద్యోగాల రీత్యా పట్టణాల్లో, పలు ప్రాంతాలలో కుటుంబాలతో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఒక చోట చేరి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు చదువులు నేర్పి ప్రయోజకులను చేసిన నాటి గురువులు మేడిచర్ల శ్రీనివాస్, యర్ర ప్రగడ రమాదేవి, నారాయణ శర్మ, ఒకె.శర్మ, పాటి విశ్వనాథంలతోపాటు ప్రస్తుత హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బావ రాజు సూర్య ప్రకాశరావులను ఘనముగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఆట పాటలతో సందడి చేశారు కుటుంబాలతో సహపంక్తి భోజనం చేశారు. తమతో కలిసి చదువుకుని ఆర్థికముగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురు సహచర విద్యార్థి మిత్రులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.40వేలు వంతున ముగ్గురు కుటుంబాలకు 1.20 లక్షలు అందజేసి మానవత్వం చాటుకున్నారు.

కార్టూ'నిజం'



వరద బాధితులకు రూ.1.40 లక్షల సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండల ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి రూ.1 లక్ష 40 వేల సాయాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సూర్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, ప్రయివేటు స్కూల్స్ జిల్లా ప్రెసిడెంట్ దొడ్డ సత్తిబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు గుబ్బల రాము, సెయింట్ చైతన్య మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ విజయ్, రామచంద్రపురం పట్టణానికి చెందిన వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జునరావు గురుదేవ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గిరీష్ ప్రభు, కేరళ విజ్ఞాన్ సబీనా, ప్రశాంతి హైస్కూల్ సాయి భరద్వాజ్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు. సాయం అందించిన స్కూల్స్ యాజమాన్య సంఘాన్ని మంత్రి అభినందించారు


మంత్రికి చెక్కు అందజేస్తున్న ప్రయివేటు స్కూల్ యాజమాన్యాలు

వృత్తి విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులు వృత్తి విద్యనభ్యసించడం ద్వారా భవిష్యత్తు కెరీర్‌లో రాణించడానికి అవసరమైన నైపు ణ్యాలు పెంపొందించుకోవచ్చు అని జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి ఎంఎకె.భీమారావు పేర్కొన్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా సమగ్ర శిక్ష స్టేట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పిఎం శ్రీ గవర్నమెంట్ హై స్కూల్ అనాతవరంలో విద్యార్థుల ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ కోర్సుల్లో ఉద్యోగ అవకాశాలు, వృత్తివిద్య అవసరతను తెలియ జేశారు. కార్యక్రమంలో ఐసెక్ట్ కోఆర్డినేటర్ ఎం భుజంగరావు ఒకేషనల్ కోర్సు ట్రయినర్ ఎం.ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్ కార్యక్రమం

వెంకన్నను దర్శించుకున్న రాజ్‌భవన్ జాయింట్ సెక్రటరీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఆంధ్ర రాష్ట్ర రాజభవన్ జాయింట్ సెక్రెటరీ సూర్య ప్రకాష్ మరియు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి మరి అర్చకులు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

సూర్యప్రకాష్‌కు స్వామి వారి చిత్రపటం అందజేత

నేరాలు ఘోరాలు

తమ్ముడిని హత్య చేసిన అన్న
-ఆస్తి తగాదాలే కారణం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పి.మల్లవరంలో ఆస్తి తగాదాలతో తమ్ముడిపై దాడి చేసి అన్న హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామంలో పత్తిగొంది వెళ్లే దారిలో చిన్న గుండం వద్ద నివాసముంటున్న అన్నదమ్ములు వెంటపల్లి ఏడుకొండలు, నూకరాజుల మధ్య గత కొన్నేళ్లుగా ఆస్తి తగదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం కొబ్బరి తోటలో కాయలు తీయించే విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కోపోద్రేకుడైన అన్న ఏడుకొండలు తమ్ముడు నూకరాజును కత్తితో విచక్షణా రహితంగా నరకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన కొబ్బరి కాయల వ్యాపారిపైకి కత్తి దూయడంతో ఆయన ప్రాణభయంతో పరుగులు తీశారు. దీంతో అక్కడ నుంచి నిందుతుడు పరార య్యాడు. సంఘటనా ప్రాంతాన్ని సిఐ చైతన్యకృష్ణ, కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది సందర్శించారు. ఈ సంఘటనపై సిఐ మాట్లాడుతూ అన్నదమ్ముల మధ్య ఇల్లు, ఉమ్మడి ఆస్తుల తగదా ఉందని, ఈ నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని అన్నారు. ఇద్దరి మధ్య ఆస్తి తగాదా అంశం కోర్టులో ఉందన్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - అన్నవరం

తొండింగ్ మండలం ఒంటిమామిడి సెంటర్లో బైక్‌పై వెళ్తూ ఒక యువకుడు ఆదివారం లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గొరసపాలెంకు చెందిన నేమాల ఉప్మాక(40) తన స్వగ్రామం నుంచి బైక్‌పై తొండింగ్ వెళ్తున్నాడు. మార్గ మధ్యలో వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీ కొంటాడు. దీంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల లాకుల వద్ద ప్రధాన కాలువలో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభించింది. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ఇవి.. చొప్పెల్ల లాకులు దాటిన తర్వాత కాలువలో సుమారు 40- 45 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానిక విఆర్ఒ ఉదయ్‌కుమార్‌కు సమాచారం వచ్చిందన్నారు. దీనిపై విఆర్ఒ పోలీసులు ఫిర్యాదు ఇచ్చారన్నారు. పోలీసులకు కాలువలో లభ్యమైన మహిళ మృతదేహం ఎత్తు సుమారు ఐదు అడుగుల రెండు అంగుళాలు ఉంటుందన్నారు. ఆమె మరణానికి గల కారణముతో పాటుగా ఊరు పేరు, వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

పురుగు మందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కరపోతు లక్ష్మీప్రవీణ్ అజయ్(22) తాపీ పని చేస్తూ జీవిస్తున్నాడు. గత నెల 25 తేదీ ఉదయం తాపీ పనికి వెళ్లాడు. అయితే మధ్యాహ్నం సమయంలో పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం అతనిని 108 వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అతనిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

పేకాడుతున్న 13 మంది అరెస్ట్

ప్రజాశక్తి - గోకవరం

పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్న సంఘటన తిరుమలయపాలెంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పేకాడుతున్నారనే సమాచారం మేరకు గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి శిబిరంపై దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.13,500, 9 బైకులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట శిబిరం నిర్వహిస్తున్న రాయి సూరిబాబుని అదుపులోకి తీసుకుని విచారించగా మరికొంతమంది శిబిరం నుంచి పరారైనట్టు తెలపారు. వారిమీద కూడా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక ఇంటి సరిహద్దు వివాదంలో జరిగిన ఘర్షణపై ఒక వ్యక్తిని గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వారి వివరాలు ప్రకారం.. ఉచ్చిలి గ్రామానికి చెందిన చిట్టి మేను వెంకటేష్ మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 3న తన ఇంటి పక్కన ఉన్న వరుసకు బంధువైన చిట్టి మేను రామకృష్ణ, అతని తల్లి ఇంటి సరిహద్దు వివాదంలో వెంకటేష్‌ను కర్రతో కొట్టి గాయ పరిచాడు. వెంకటేశు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

9 వరకూ మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రయివేటు మద్యం షాపులకు ఈ నెల 9 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ముమ్మిడివరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్ ఛార్జ్ ఎల్.చిరంజీవి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ముమ్మిడివరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ముమ్మిడివరం, కాట్రేనికోన మరియు ఐ.పోలవరం మండలాల పరిధిలో మొత్తం 13 మద్యం షాపులకు దరఖాస్తులను ఈ నెల 9 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. దరఖాస్తులను ఈ నెల 11న కలెక్టరేట్ కార్యాలయం నందు గోదావరి భవన్ లో దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ తీస్తారని ఆయన అన్నారు.

సాధారణ ఛార్జీలతో ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తితో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

దసరా సందర్భంగా సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఎక్కువ డిమాండ్ ఉండడంతో అధిక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎఎ డిపోల నుంచి ఎన్ని బస్సులు రాకపోకలు సాగిస్తాయి. ఏ విధమైన ఛార్జీలు వసూలు చేస్తారనే తదితర అంశాలపై ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

హైదరాబాద్‌కు ఏయే తేదీల్లో బస్సులు వెళతాయి.?

కాకినాడ జిల్లాలో మూడు డిపోల పరిధిలో 288 ఆర్‌టిసి సర్వీసులు నడుస్తున్నాయి. ఈ దసరాకు ప్రత్యేకంగా 140 బస్సులను రెండు వైపులా తిప్పుతున్నాము. ఈనెల 8న కాకినాడ డిపో నుంచి 2 బస్సులు, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి ఒక్కో బస్సు, 9న కాకినాడ, ఏలేశ్వరంల నుంచి 3 చొప్పున, తుని నుంచి 2, ఏలేశ్వరం నుంచి 3, పదో తేదీన కాకినాడ నుంచి 7, తుని నుంచి 3, ఏలేశ్వరం నుంచి 4, 11న కాకినాడ నుంచి 6, తుని, ఏలేశ్వరంల నుంచి 5 చొప్పున తిరుగుతాయి.

ఇతర ప్రాంతాలకు సర్వీసులు ఎలా నడుస్తాయి.?

కాకినాడ, తుని, ఏలేశ్వరం ఆర్‌టిసి డిపోల పరిధిలో హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, విజయవాడ, శ్రీకాకుళం వంటి ముఖ్య ప్రాంతాలకు బస్సులు నడపనున్నాము. ఈనెల 8 నుంచి 11 వరకు హైదరాబాద్‌కు 42, విజయవాడకు 20, విశాఖకు 20 చొప్పున ఏర్పాటు చేశారు. బెంగళూరుకు ఒక ప్రత్యేక బస్సు సర్వీసును నడుపుతున్నాం. వీటిలో సూపర్ లగ్జర్ 23, అల్ట్రా డీలక్స్ 14, ఎక్స్ ప్రెస్ సర్వీసులు 4 ఉన్నాయి. రద్దీకు అనుగుణంగా విజయవాడ, విశాఖపట్నం వరకు అదనపు సర్వీసులు నడుపుతాము.

ఛార్జీలను ఏమైనా పెంచారా.?

ఆయా మార్గాల్లో నడిచే బస్సుల ఛార్జీలనే ఈ ప్రత్యేక బస్సుల్లోనూ వసూలు చేస్తాం. రాకపోకలకు కలిపి



ఒకేసారి ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే ఛార్జీలో 10 శాతం రాయితీ ఉంటుంది. ఇప్పటికే రిజర్వేషన్ల బుకింగ్ జరుగుతున్నాయి. ఈ ప్రత్యేక బస్సులు ఆయా డిపోల్లో సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఛార్జీల వివరాలు తెలియజేయండి.?

కాకినాడ నుంచి వయా రాజమహేంద్రవరం, జంగారెడ్డిగూడెం, ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కి సూపర్ లగ్జరీ బస్సుకి రూ.778, కాకినాడ నుంచి వయా రావులపాలెం విజయవాడ మీదుగా హైదరాబాద్‌కి రూ.809, కాకినాడ నుంచి వయా రాజమహేంద్రవరం విజయవాడ మీదుగా హైదరాబాద్‌కి రూ.806 చొప్పున ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాకినాడ నుంచి హైదరాబాద్‌కు అమరావతి బస్సుకి రూ.1238, వెన్నెల 1442, స్టార్ లైనర్ రూ.1048, నైట్ రైడర్ రూ.1103 ఛార్జీలను వసూలు చేస్తున్నాం.

సామర్లకోటలో స్వచ్ఛ రైలు బండ్లు

ప్రజాశక్తి - సామర్లకోట

వందేభారత్ రైలును క్లీన్ చేస్తున్న సిబ్బంది

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వచ్ఛ రైలుబండ్లు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో వెయిటింగ్ హాల్స్ శుభ్రపరచడం, 12840 మెయిల్ ఎక్స్‌ప్రెస్,13351 బొకారో ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికులకు చెత్తను డస్ట్‌బిన్‌లలో వేయమని కోరడం, రైలు ప్రయాణీకులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడం, రైళ్ళను పరిశుభ్రంగా ఉంచాలని ప్రోత్సహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కల్యాణి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కెవి.గిరి, టికెట్ చెకింగ్ సిబ్బంది, ఆర్‌పిఎఫ్ సిబ్బంది, సఫాయివాల సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమోహన్‌కు మహాత్మా గాంధీ జాతీయ అవార్డు

ప్రజాశక్తి - కాకినాడ

అవార్డు అందుకుంటున్న కృష్ణమోహన్

మనం ఫౌండేషన్ చే ప్రతి సంవత్సరం సామాజిక సేవా రంగంలో ఇస్తున్న మహాత్మా గాంధీ శాంతి సేవా రత్న అవార్డుకు కాకినాడకు చెందిన తాళ్లూరి కృష్ణమోహన్ ఎంపిక య్యారు. శనివారం హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ సెంటర్ లో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సామాజిక సేవలు చేసే అతిరథ మహారథుల సమక్షంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా ఆ అవార్డును కృష్ణమోహన్ అందుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా సామాజిక సేవ చేయడం జరుగుతుందన్నారు. కృష్ణమోహన్ ఈ అవార్డుకి ఎంపిక అవ్వడం పట్ల ఆప్ నాయకులు, స్నేహితులు నరాల శివ, శ్రీనివాస్‌రాజు, పి.సుబ్రహ్మణ్యం, కనకదుర్గ, రియాజ్, పి.లక్ష్మణాచార్యులు, జానకీ రామయ్య హర్షం వ్యక్తం చేశారు.

మండుతున్న ఎండలు

36 డిగ్రీలు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వర్షాకాలం మొదలైన ఎండాకాలాన్ని తలపిస్తున్నట్టు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రతిరోజు 36 డిగ్రీలు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో సామాన్యులు విలవిలాడిపోతున్నారు. వర్షాకాలంలో 29-30 డిగ్రీలు ఉండే ఉష్ణోగ్రతలు ఒకేసారి 35 -36 డిగ్రీలు నమోదవడంతోపాటు ఉక్క పోత మరింత అధికమైంది. దీంతో వద్దులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ రోడ్లన్నీ మధ్యాహ్నం 12 గంటలకు నిర్మాణస్యంగా తయారవుతున్నాయి.

ఉక్కపోతలకు అప్రమత్తంగా ఉండాలి

ఉష్ణోగ్రతలు పెరిగి వేసవిన తలపించడంతోపాటు వాతావరణంలో మార్పుల వల్ల చెమటలు అధికంగా పడుతున్నాయన్నాయి. దీనివల్ల ఒంట్లో నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని దీనికి మంచినీరు ఓఆర్ఎస్ ద్రావణం అధికంగా సేవించాలని ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు

నిర్మానుష్యంగా మారిన రహదారి

శివరత్నంకు అవార్డు అందజేస్తున్న ప్రముఖులు

హెచ్‌ఎం శివరత్నంకు గురు బ్రహ్మ అవార్డు

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలోని కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నంకు రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగం పత్రిక వారు ' గురు బ్రహ్మ అవార్డు' ప్రదానంచేశారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో నన్నయ్య యూనివర్సిటి రిజిస్ట్రార్ జి.సుధాకర్, తూర్పుగోదావరి జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి కె వాసుదేవరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ గంగిరెడ్డి చేతులు మీదుగా మెమెంటో అందజేసి సత్కరించారని కరస్పాండెంట్ రామోజు అనురాధ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బంధువులు సత్యనారాయణ, శంకర్, రాజు, కిరణ్, సత్తిబాబు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న పారిశ్రామిక వేత్త పాపారావు

బాధితునికి రూ.15 వేల సాయం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని పెదపళ్ళకు చెందిన ఏడిద రవికుమార్ అనారోగ్యానికి గురై రాజమహేంద్రవరం ప్రయవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి గ్రామ పెద్దల ద్వారా విషయం తెలుసుకున్న పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు నెక్కంటి బుజ్జి గ్రామ పెద్దల సమక్షంలో ఏడిద రవికుమార్ కుటుంబ సభ్యులకు చికిత్స నిమిత్తం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ఉల్లి ధరతో బెంబేలు

కిలో రూ.50 నుంచి రూ.80

ప్రజాశక్తి -మామిడికుదురు

ఉల్లి చేసే మేలు తల్లి చేయలేదంటారు ఉల్లి వాడకం లేనిదే ఏం కూర వండటం సాధ్యం కాదు ఉల్లి వాడకం అధికం అందుకేనేమో ఉల్లి ధర మళ్ళీ ఘాటు ఎక్కిస్తుంది. కిలో 30 నుంచి 40 మధ్య ఉండేది ప్రస్తుతం మార్కెట్లో ఆయా రకాలు నాణ్యతను బట్టి రూ.50 నుంచి రూ.80 లోపు ధర పలుకుతోంది

అధిక వర్షాలతో తగ్గిన దిగుబడి.

మన రాష్ట్రంలో నెల్లూరు పరిసర ప్రాంతాలలో అధికంగా ఉల్లి పంట పండిస్తారు ఉల్లి వాడకం ఎక్కువ కావడం, ఉల్లి పంటలు రైతుల చేతికొచ్చే సమయానికి వరదలకు నష్టం వాటిల్లింది మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి ఉల్లి దిగుమతి జరుగుతోంది మన జిల్లాలో జాతీయ రహదారిపై రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం వరకు వివిధ చోట్ల ఉల్లి మార్కెట్లు ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరుపుతున్నారు రెండు నెలల్లోనే ఉల్లి ధర రెట్టింపు అవ్వటం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విజయదశమి, దీపావళి, కార్తీకమాసం వరస పండుగలు, ముహూర్తాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉల్లి వాడకం అధికంగా ఉంటుంది పండుగల నేపథ్యంలో వాడకం ఎక్కువ అవ్వటంతో మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

పావు కిలోతో సరిపెట్టుకోవాల్సిన దుస్థితి

ప్రస్తుతం మార్కెట్లో ఉల్లిపాయల కొనాలంటే సాధారణ కుటుంబాలకు అందుబాటులో లేని ధరలు ఉన్నాయి. పేద, ధనిక తేడా లేకుండా వంటకాలలో ఉల్లిని వాడతారు ఇటీవల వ్యాపారులు రోజుకొక రేటుతో ఉల్లి ధర పెంచుతూ అమ్ముతున్నారు. కారణం అడిగితే మార్కెట్లో కొరత ఏర్పడిందని చెబుతున్నారు కేజీ కొందామని వెళ్తే పావు కేజీతో సరి పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది

ఉల్లి కొరత తీర్చండి

ఉల్లిపాయ మార్కెట్ ధరలు రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నాయి. ఉల్లి కొరతలను ఆసరాగా చేసుకుని వ్యాపారులు నాణ్యతకు తగ్గి నిల్వ కు పనికిరాని ఉల్లిపాయలు విక్రయిస్తున్నారు. హోటల్ నిర్వహించడం కష్టంగా ఉంది ఇకనైనా ప్రభుత్వాధికారులు, ప్రజాపతినిధులు స్పందించి ఉల్లి ధర తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలిని కోరుతున్నా.

- మేడేపల్లి చిన్న సత్యనారాయణ, హోటల్ నిర్వహకుడు, అప్పనపల్లి

గోతులమయంగా రహదారి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఆర్అండ బి రహదారి గోతులు మయంగా ఉంది. ఈరహదారి పై వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు కపిలేశ్వరపురం నుండి పలు ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ రహదారి మీదుగానే వెళ్లాలి. వర్షాలు కురిసే సందర్భాల్లో గోతుల్లో కి నీరు చేరడంతో రహదారి కనపడక వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి మీదుగా భారీ వాహనాలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అధికారులు అనేక అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో రహదారి పై వెళ్లాలంటే ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు .ఈ రహదారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేటికీ రహదారి సమస్య పరిష్కారం కాలేదు. ప్రతి నిత్యం రద్దీగా ఉండే రహదారిని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రమాదాల బారిన పడకుండావెంటనే మెరుగుపరచాలని లేదా అధ్వానంగా ఉన్న గుంతలకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు ప్రయాణికులు విద్యార్థులు కోరుతున్నారు .

అప్పన కుటుంబానికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-మామిడికుదురు

పితృ వియోగములో ఉన్న మామిడి కుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ కుటుంబాన్ని పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ పలువురు ఆదివారం పరామర్శించారు. శ్రీరామకష్ణ తండ్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అప్పన నరసింహారావు ఇటీవల గుండెపోటుతో మతి చెందారు. ఆయన కుమారులు మామిడి కుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్పన శ్రీ రామకృష్ణ మరియు సోదరులను కొత్తూరు శ్రీనివాస్, అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, జెడ్‌పిటిసి సభ్యులు కసిరెడ్డి అంజిబాబు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, అమలాపురం పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పరామర్శిస్తున్న పిసి సి ఉపాధ్యక్షుడు కొత్తూరి తదితరులు

LOST OF PASSPORT

I, Sai Krishna Thota, S/o Vishnumurthy Thota resident of Veeravaram Village, lost my original passport No. G0819456 issued by passport office Vishakapatnam, dated 21-12-2006, while I was shifting household goods and documents between Veeravaram village and Kakinada. Insite of my best efforts I, could not trace out its whereabouts. If anybody finds my original passport please intimate the same.

SAI KRISHNA THOTA
Veeravaram, CELL: 89197 22566
Date.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 341/2006

Between:

బోను కనకం -వాది

AND

బోను సోములు (died) వగైరాలు -ప్రతివాద్లు

7వ ప్రతివాది: కండపోతుల జయ, W/o. రవి, 52 సం॥లు, డోర్ నెం. 44-10-15/1, అన్నపూర్ణమ్మపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు పై కోర్టు వారి నుండి మరియు పోస్టల్ నుండి సమన్లు పంపించిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ది. **14-10-2024 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం
రామచంద్రపురం అడ్వకేటు, అనపర్తి
05-10-2024 సెల్: 9912946959

యానాం వార్తలు

కుర్చీ ఆట ఆడుతున్న విద్యార్థినులు

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం రూరల్

మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి నేతృత్వంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మదర్ థెరిసా నర్సింగ్ కళాశాల, ఐటిఐ విద్యార్థినులను ఐలాండ్ నెంబర్ 3, మడ అడవులకు బోటు మార్గంలో తీసుకెళ్లి పర్యావరణ పరిరక్షించే అంశంతో పాటు, సమాజంలో ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేసి లెమన్ స్పూన్ రేస్, మ్యూజికల్ చైర్ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యా శ్రీనివాస్, మురళీధరన్, కోఆర్డినేటర్ ఎ.రిప్కా రోసెలిన్, కె సత్యనారాయణ, కనకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిఎం స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - సామర్లకోట

9,10 తరగతి విద్యార్థులకు అందించే పిఎం యశస్వి పథకానికి బీసీ, ఇబిసి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సామర్లకోట ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.75 వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తారన్నారు. ఇంటర్ విద్యార్థులకు రూ.1.25 లక్షలు ఇస్తారని, ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. పట్టణంలో వార్షిక ఆదాయం రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలకు మించరాదన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ yet.nta.ac.inలో చూడాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఏర్పాటైన నూతన కార్యవర్గం

జిల్లా ఫొటోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గడ్డం సురేష్, గౌరవ అధ్యక్షులు కాజా బాబు ఆధ్వర్యంలో అమలాపురం ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అన్ని మండలాల నుంచి ప్రస్తుత సెక్రటరీలు, అమలాపురం ఫొటోగ్రాఫర్స్ అత్యధికంగా హాజరై కొత్త యూనియన్ ఎన్నుకున్నారు.కొత్త యూనియన్ సభ్యులు అధ్యక్షులు కట్టమూరు కృష్ణ, గౌరవ సలహాదారుడు గురు, దీప్తి మోహన్ ,ప్రెసిడెంట్ చెల్లుబోయిన రమేష్, వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ ,సెక్రటరీ రెడ్డి శ్రీనివాస్, ట్రెజరీ కోటి, జాయింట్ ట్రెజరీ శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు బాలాజీ, సతీష్, గోపి సుదర్శన్, రాధాకృష్ణ, హేమ్ చరణ్, శేఖర్, టిఆర్‌కె.కుమార్, పి.శ్రీనివాస్, కె.సీతారాం, రాజీవ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెల్లుబోయిన రమేష్ మాట్లాడుతూ అన్ని మండలాల యూనియన్ ప్రెసిడెంట్, సెక్రటరీ ల సహకారం తీసుకుంటూ, మా యూనియన్ ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తానని అన్నారు.

జాతీయ హ్యాండ్ బాల్ జట్టుకు ప్రణీత్ ఎంపిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జాతీస్థాయి హ్యాండ్ బాల్ జట్టులో ఆత్రేయపురం చెందిన ముదునూరి ప్రణీత్ వర్మకు స్థానం లభించింది. సిబియస్ఇ సౌత్ జోన్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్) రాష్ట్రాలు పాల్గొన్న హ్యాండ్ బాల్ పోటీలలో అండర్ 19 విభాగంలో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ తరపున ముదునూరి ప్రణీత్ వర్మ తో కలిసిఆడిన జట్టుకు ప్రథమ స్థానం లభించింది. హైదరాబాద్ లో మరియు ది క్రాక్ ప్లానెట్ స్కూల్లో మియాపూర్ లో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం పొందిన హ్యాండ్ బాల్ జట్టు జాతీయ స్థాయిలో నేటి నుండి అక్టోబర్ 10 వరకు నాలుగు రోజులపాటు ఉత్తరప్రదేశ్లోని ఘజియాబాద్ జిల్లా మోడీ మోడీనగర్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రకాష్ నగర్ విద్యానికేతన్ లో ఇంటర్ చదువుతూ హ్యాండ్ బాల్ జాతీయ జట్టులో స్థానం పొందిన ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి ప్రణీత్ వర్మను గ్రామస్తులు అభినందిస్తున్నారు

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. 130/2023
O.S. 447/2017

Between:

పోతుల కృష్ణమూర్తి -వాది

AND

1. దున్నా మోహనరావు వగైరా -ప్రతివాదులు

2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది:

శ్రీమతి దున్నా అనిత, భర్త: దున్నా కామేశ్వరరావు అనే నాని, డోర్ నెంబర్ 5-87, శీల లంక గ్రామము, కాజులూరు మండలం

పై నెంబర్ పిటిషన్‌లో మిమ్ములను దావాలో రెండవ ప్రతివాదిగా చేర్పించమని మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక EVADE చేసినందున, నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఇమ్మని శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. ది. 14-10-2024వ తేదీన వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ది **14-10-2024 తేదీన మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10-30 లకు** పై కోర్టుకు హాజరై ఏమైనా అభ్యంతరములు వున్న యెడల మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానింపబడునని మీకు తెలియచేయడమైనది

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

ఉప్పులూరి రామారావు, అడ్వకేట్
63-3-4బి, ఉప్పులూరివారి వీధి
కాకినాడ కాకినాడ- 533003
ది.1-10-2024 సెల్: 9949045514